# Celebration of Awareness about Traffic rules – A National event (Road Safety Week) organized at Dravidian University

తేది: 24.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 31వ జాతీయ రహదారి వారోత్సవాలను పురస్కరించుకుని వర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం వర్సిటీ మెయిన్ గేట్ ఎదుట సాయంత్రం వాహనదారులను నిలిపి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా పెట్టుకోవాలని, కార్లు నడిపే వాహనదారులు సైతం సీటు బెల్టులను పెట్టుకోవడం వలన ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయస్థితి నుండి బయటపడవచ్చని అన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ట్రిపుల్ రైడింగ్‌లు చేయడం మానుకోవాలన్నారు. అధిక స్పీడుతో వాహనాలను నడపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు.

వర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ... విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్లు మాట్లాడుతున్నారని, అది అత్యంత ప్రమాదకరమని సూచించారు. రోడ్డుపై వాహనాలను నడిపేటప్పుడు తప్పకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. హెల్మెట్లు తప్పనిసరిగా ధరించి వాహనాలను నడపాలని అన్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు.

ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య శ్రీనివాసకుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎస్. చిన్నరెడ్డయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. వి. గోపాల్, డా. కేశవమూర్తి, డా. శ్రీప్రియ, డా. మెర్సీజ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.




సేవా పథకం (NSS)
విశ్వవిద్యాలయం
శ్రీనివాసవనం, కుప్పం - 517426, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
రోడ్డు భద్రత వారోత్సవాలు


సేవా పథకం (NSS)
విశ్వవిద్యాలయం
కుప్పం - 517426, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
రోడ్డు భద్రత


జాతీయ సేవా పథకం
ద్రావిడ విశ్వవిద్యా
శ్రీనివాసవనం, కుప్పం - 517426, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
31 వ జాతీయ రోడ్డు భద్రత